

గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' లో కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-గూడూరు

గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం నాగలాపురం గ్రామ శివార్ల నుండి సుంకులమ్మ దేవాలయం వరకు 'వర్షాకాల పరిశుభ్రత' అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సుంకులమ్మ దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడ ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ, డ్రైన్స్ క్లీన్ చేసుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశుభ్రతకు సంబంధించి ఎన్ని కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. అప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో నాగులాపురం గ్రామ పంచాయతీ 80 శాతం ప్రజల నుండి సానుకూల స్పందన పొందినందుకు కలెక్టర్ పంచాయతీ సిబ్బందిని అభి నందించారు. ఇదే విధంగా కొనసాగించాలని పంచా యతీసిబ్బందిని ఆదేశించారు. తొలుత పెంచికల పాడు జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు శుభ్రత ఏ విధంగా పాటించాలనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం క్లాప్ మిత్రలకు కలెక్టర్ సన్మానం చేశారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న హౌసింగ్ లే ఔట్ ను పరిశీలించి లబ్దిదారులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి,హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, సర్పంచి నయోమి, ఎంపిడిఒ మధులత, తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నాగులాపురంలో మొక్కలు నాటి నీరుపోస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా



గూడూరు మండలం నాగులాపురం సభలో మాట్లాడుతున్న కలెక్టర్ పి రంజిత్‌బాషా

స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం

-నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ -ప్రయివేటు సంస్థలకు ఎస్‌టిపి నిర్వహణ
-ఖేలో ఇండియా పనులకు ప్రతిపాదనలు పంపండి
-గ్రీన్ సిటీ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి
-ఎస్ఎస్ ట్యాంకు వద్ద 135 ఎకరాల భూమికి సర్వే



ఎస్ఎస్ ట్యాంకును పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ విశ్వనాథ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బలమైన పునాదులు వేసేలా అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. జమ్మిచెట్టు, సంకల్‌బాగ్, ఓల్డ్ పంప్‌హౌజ్‌ల వద్ద ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలు చేపట్టాలని సూచించారు. మరో ఎస్‌టిపి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ఐదు మైదానాల్లో క్రీడాసౌకర్యాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీలో భాగంగా 5 పార్కులను అభివృద్ధి చేయడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ఒఆర్ఎస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. అక్కడ నగరపాలక సంస్థకు చెందిన 135 ఎకరాల భూమిని సర్వే చేసి, రక్షణ వలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. మాధవినగర్ సమీపంలో తాగునీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, మామిదాలపాడులో పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఇ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ ఎడి విజయలక్ష్మి, ఎంఇ మనోహర్ రెడ్డి, డిఇఇ గిరిరాజ్, నరేష్, గంగాధర్, క్రిష్ణలత, ఎఇలు ప్రవీణ్ కుమార్, వైష్ణవి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

25న ఎస్ఎఫ్ఐ చలో కలెక్టరేట్

- పోస్టర్ ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కర్నూలు నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో 'ఛలో కలెక్టరేట్' పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ.. ఆగస్టు 25న విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్నా కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ విద్యారంగంపై కూటమి ప్రభుత్వం సవితతల్లి ప్రేమ చూపుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమి కూడా అమలు చేయలేదన్నారు. ఇందులో భాగంగా జిఒ నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6400 కోట్ల వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు రూ.3000 పెంచి మెరుగైన వసతులు అందించాలని. విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని వాటితోపాటు జిల్లాలో నెలకొన్న సమస్యలపై ఈనెల 25 జరగనున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యక్షులు శ్రీనివాసులు, అమర్, నగర నాయకులు యోగి తదితరులు పాల్గొన్నారు.

సురవరం మృతికి కర్నూలు ఎంపీ సంతాపం



పత్తికొండలో సురవరం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సిపిఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సంతాపం తెలిపారు. సురవరం సుధాకర్‌రెడ్డి విద్యార్థి సంఘం నాయకుడి నుంచి రాజకీయ పార్టీ అగ్రనేతగా ఎదిగారని కొనియాడారు. అనేక ప్రజా పోరాటాలు చేసిన ఆయన దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారాన్నారు. సురవరం మృతి బాధా కరమని, ఒక్క గొప్ప నాయకుడిని కోల్పోయామని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

పత్తికొండ రూరల్ : భారత కమ్యూనిస్టు మాజీ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం సిపిఐ పత్తికొండ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.గురుదాసు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె.పెద్దవీరన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, ఎఐటియుసి తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నెట్టి కంతయ్య.ఎం రంగన్నలు ఆధర్యంలో పైన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎఐటియుసి తాలూకా ఉపాధ్యక్షులు ఎం.రాజప్ప, హమాలి సంఘం నాయకులు నాగేంద్ర, రంగస్వామి,శివ,పరశురాముడు, ఉచ్చన్న పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన జాగ్రత్తగా నిర్వహించాలి

- డిఎస్‌సి అభ్యర్థుల సెలక్షన్ శిక్షణపై ఆర్‌జెడి సామ్యూల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జాగ్రత్తగా నిర్వహించాలని ఆర్‌జెడి కె. సామ్యూల్ సిబ్బందికి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఏర్పాటు చేసిన బృందాలకు శిక్షణ నిర్వమించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శామ్యూల్ పాల్ అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆర్‌జెడి. కె.సామ్యూల్ మాట్లాడుతూ. ఎ.చిన్న అవాంతరం జరగకుండా విద్యాశాఖ సూచించిన నిబంధనల మేరకు విధివిధానాలు అమలు చేయాలన్నారు. విధి విధానాలకు భిన్నంగా సర్టిఫికెట్ల పరిశీలన జరగడానికి వీల్లేదని ఆదేశించారు. సర్టిఫికెట్ల పరిశీలన బృందాలు అత్యంత జాగ్రత్తగా ధృవపత్రాలను పరిశీలించాలన్నారు. సమావేశంలో నంద్యాల డిఇఒ జనార్దన్ రెడ్డి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ సంచాలకులు సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు బిసి సంక్షేమ శాఖ సంచాలకులు హాజరై సూచనలు ఇచ్చారు.

ఫోన్‌లో ఆధార్ చూపించినా ఉచిత ప్రయాణం

- ప్రజాశక్తి కథనానికి ఆర్‌టిసి డిఎంల స్పందన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఫోన్‌లో ఆధార్ కార్డు చూపించినా ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి ఇస్తున్నామని ఆర్‌టిసి కర్నూలు 2 డిపో మేనేజర్ కెఎల్‌కె శర్మ, ఎమ్మిగనూరు డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు తెలిపారు. ప్రజాశక్తిలో శుక్రవారం 'ఉచిత ప్రయాణానికి ఒరిజినల్ కష్టాలు' శీర్షికతో ప్రచురితమైన కథనంపై వారు స్పందిస్తూ వేర్వేరు ప్రకటనలు జారీ చేశారు. మహిళలు ఫోన్‌లో ఆధార్ కార్డు చూపించినా జీరో టికెట్ జారీ చేసేలా కండక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

వికలాంగులపై జాలి లేదా..?

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లాలో వేల సంఖ్యలో వికలాంగులకు చెందిన పింఛన్లను తొలగించారు. ఈ పింఛన్ల తొలగింపునకు సంబంధించి నోటీసులను లబ్ధిదారులకు నేరుగా సచివాలయాల నుండి అందజేస్తున్నారు. ఒక్కసారిగా నోటీసులు అందుకున్న లబ్ధిదారులు అవాక్కవుతున్నారు. ఇన్నాళ్లపాటు పింఛన్ అందుకుంటున్న తమకు ఇప్పుడు అనర్హులుగా తేల్చడం పట్ల మండిపడుతున్నారు. వికలాంగుల కేటగిరీ కింద పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు సదరం సర్టిఫికెట్‌ను ప్రామాణికంగా తీసుకొని పింఛన్ అందజేస్తున్నారు. గతంలో జారీ చేసినటువంటి సదరం సర్టిఫికెట్లు తప్పుడుగా భావించి ప్రస్తుత కూటమి సర్కార్ పింఛన్లను తొలగించింది. నోటీసులు తీసుకున్న లబ్ధిదారులు నేరుగా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తుంటే మళ్లీ సదరం క్యాంపుకు వెళ్లి పరిశీలన చేసిన తర్వాతనే పింఛన్ పొందే అవకాశం ఉందని చెబుతున్నారు. తప్పుడు ధృవపత్రాలతో పింఛన్ పొందింది నిజమైతే ఆ పత్రాలు జారీ చేసిన వైద్యులపై కూడా చర్యలు తీసుకోవాలి. అలా కాకుండా పింఛన్‌దారుల పొట్ట కొట్టడం విడ్డూరంగా ఉంది. వికలాంగులపై జాలి లేదా అంటూ కూటమి ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఎరువుల పేరుతో దగా: డిఎపి ఎరువులు కావాలంటే సిఎంఎస్ ఎరువులు కొనాల్సిందేనని రైతులను వ్యాపారస్తులు హుకుం జారీ చేస్తున్నారు. పత్తికొండ పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణం యాజమాని రైతుకు డిఎపి కావాలంటే సిఎంఎస్ లింకు పెట్టడంతో దిక్కుతోచక రైతు కొనుగోలు చేశారు. పేరు ,ఊరు, చిరునామా లేకుండా రసీదులు కూడా ఇచ్చారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల దుకాణాల యాజమాన్యాల లాభం కోసం రైతులను తీవ్రంగా నష్టాల ఊబిలోకి నెడుతున్నారు. ఎరువు దుకాణ యాజమాన్యాలు రైతు ఏదైనా కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా ఎరువుల దుకాణాల్లో రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పిచికారి మందులకు ఎలాంటి రసీదులు ఇవ్వకుండా డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన బిల్లు ఇవ్వకపోతే పంటలకు ఏమైనా నష్టం జరిగితే ఎవరిని అడగాలని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

ఎడతెరపిలేని వర్షాలు: నంద్యాల జిల్లాలో గత వారంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసాయి. దీంతో జిల్లాలో వంకలు, వాగులు పొర్లిపొంగాయి. నంద్యాల కుందూ నదిలో వరద ఉధృతి పెరిగింది. ఆత్మకూరు పట్టణ సమీపంలోని భవనాసి వాగు ఉధృతంగా ప్రవహించింది. పగిడ్యాల మండల కేంద్రంలో కురిసిన వర్షాలకు ప్రభుత్వ కార్యాలయాలు కుంటలను తలపించాయి. కర్నూలు జిల్లాలోనూ ముసురు వాన పడింది. కర్నూలు నగరంలోని ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు పారాయి. పలు ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

గళమెత్తిన అంగన్వాడీలు : ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీలు గళమెత్తారు. ముఖ్యంగా వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. అనంతరం సిడిపిఒలకు, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు.





విద్యార్థులకు జ్ఞాపికలు సర్టిఫికెట్లు అందజేస్తున్న డాక్టర్ ముప్వర శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

పరిపాలన ఆద్యుడు ప్రకాశం పంతులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టంగుటూరి ప్రకాశం పంతులు పరిపాలన ఆద్యుడని లయోలా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ముప్వ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కర్నూలులోని స్థానిక కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సాహితీ సదస్సు ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ముప్వ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు ఎక్కడ పనిచేసినా పేద ప్రజల కోసం పరితపించే వారిని, అలాంటి నాయకుడు మన తెలుగువాడు కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి జమీందారి వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు.కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఆయన జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని అన్నారు. జెఎస్ఆర్‌కె శర్మ , క్లస్టర్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ అక్తర్ భాను, మానవ శక్తి పరిశోధన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మన్సూర్ రెహమాన్ మాట్లాడారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, మొమెంటో. సర్టిఫికెట్లు అందజేశారు. డిఎస్‌పి మహబూబ్‌బాషా, ఫామిద, ఎ.జయలక్ష్మి, జి.రాధా రమణి, సవిత, సునీత, నూర్‌బాషా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వొకేషనల్‌లో టంగుటూరి జయంతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు, నగరంలోని బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామినాయక్ లెక్చరర్స్ ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, వాణి ప్రసన్న, రామకృష్ణ, విజయశేఖర్ , మల్లికార్జున, సోమేష్, జబీన్ అక్తర్,లక్ష్మి, ఉల్గోజిరావు, చిన్న మల్లేశ్వరుడు , నాన్ టీచింగ్ సిబ్బంది భాస్కర్, మద్దిలేటి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ పై దేశ వ్యాప్త ఉద్యమం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్‌సి వర్గీకరణపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పొదుపుభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎస్‌సిల ఐక్యతపై మోడీ, బిజెపి కుట్ర చేస్తుందన్నారు. ఎస్‌సి వర్గీకరణ ముసుగులో, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని తొక్కేస్తూ ఉంటే కనీసం నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. ఈ సమావేశం లో మాల బాలముని, మునమ్మ, ధనుష్, గోవర్ధన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఎపి మెగా డిఎస్‌సిలో 'ప్రతిభ' విద్యార్థుల ప్రభంజనం

400కు పైగా ఉద్యోగాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎపి మెగా డిఎస్‌సి -2025 ఫలితాలలో కర్నూలు ప్రతిభ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో విశేష ఫలితాలు సాధించారు. ప్రభంజనం సృష్టించారు. ఇప్పటి వరకు తెలిసిన సమాచారం ప్రకారం ఈ సెంటర్ నుంచి శిక్షణ పొందిన 400కు పైగా విద్యార్థులు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడం విశేషం. ఈ విజయానికి కారణం ఉపాధ్యాయుల నాణ్యమైన బోధన, డైలీ టెస్టులు, వీక్లీ టెస్టులు, వెంటనే రిజల్ట్ ఇచ్చే పద్ధతి, పరీక్షా పేపర్ల సమగ్ర విశ్లేషణ అని విద్యార్థులు తెలిపారు.వివిధ క్యాటగిరీలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ విద్యార్థులు తమ మేటి ప్రతిభను చాటారు. కర్నూలు జిల్లా స్థాయిలో అనేక అగ్రస్థానాలను ప్రతిభ విద్యార్థులు దక్కించుకున్నారు.

మొదటి స్థానం : వి. నాగరాజు (బయాలజీ – 85.67), ఎర్రమల సుభాషిని (బయాలజీ– 81.35), కె.వెంకటేశ్వర నాయక్ (మ్యాథ్స్ – 75.64),

రెండో స్థానం : కొమ్ము సుధారాణి (సోషల్ – 80.04), బరికె సుమలత (సోషల్ – 81.75),

మూడో స్థానం : పుల్లయ్య గంజి (ఫిజిక్స్ – 78.89), తూర్పునాటి రమాదేవి (బయాలజీ – 79.03), టిజిటి విభాగంలో 78.64 మార్కులతో జోన్–4 కర్నూలు లో మూడవ ర్యాంకు,

నాలుగో స్థానం : ఎం. చంద్రకళ (సోషల్ – 71.07),

ఐదో స్థానం : వి. సంపత్ కుమార్ (తెలుగు – 83), పి. సుల్తాన్ బాషా (సోషల్ – 83.20), బోయ మునిస్వామి (మాథ్స్ – 82.98),

ఏడవ స్థానం : వి. రాజ్‌కుమార్ (బయాలజీ – 75.55),

తొమ్మిదవ స్థానం : బంటుపల్లె మద్దయ్య (సోషల్ – 81.75)అనంతపురం జిల్లా నుండి ఎస్.సబ అంజుమ్ (ఎస్‌జిటి – 89.01) మొదటి స్థానం, కడప జిల్లా నుండి సంజీవ రాయుడు (బయాలజీ– 80.54) ఎనిమిదవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అరుణాచలం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషి, అంకితభావం, నిరంతర శ్రమతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. మెగా డిఎస్‌సి -2025 విజయం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయక మైలురాయి అన్నారు. అభినందన సభలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎంపికయిన అభ్యర్థులతో 'ప్రగతి' డైరెక్టర్ అరుణాచలరెడ్డి



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్‌రెడ్డి

వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలి

పత్తికొండ ఎంపిడిఒ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి పత్తికొండ

వికలాంగుల పింఛన్లను వెంటనే పునరుద్దించాలని సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పత్తికొండ ఎంపిడిఒ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు, వికలాంగులు కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న అధ్యక్షతనిర్వహించిన ధర్నా నుద్దేశించి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి పింఛన్లు తీసుకుంటున్న వికలాంగులకు నోటీసులు ఇవ్వడం వల్ల మానసిక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. కళ్లెదుట గుడ్డి, మూగ అంగవైకల్యం కలిగిన వికలాంగుల పింఛన్లను నిలిపివేయడం పట్ల వికలాంగుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పట్టించుకోవడంలేదని అధికారులపై మండిపడ్డారు. వికలాంగుల అన్యాయం జరిగితే సిపిఎం వారికి అండగా నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. అనంతరం వికలాంగుల తరుపున సిపిఎం నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఒ కవితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు రామాంజనేయులు, రామన్న ,సుంకమ్మ, రవి ,జైసింహారావు, ప్రజానాట్యమండలి కాశన్న, డివైఎఫ్ఐ నాయకులు అల్లీపీర తిరుపాలు పాల్గొన్నారు.

స్టేట్ లో 13 వ ర్యాంకు జిల్లాలో రెండవ ర్యాంకు

పట్టు సాధించిన కృష్ణదొడ్డి కోదండరాముడు

ప్రజాశక్తి-సి బెళగల్

విద్యలో రాణించి ఉద్యోగంలో పట్టు సాధించాడు డిఎస్‌సిలో మండలంలోని కృష్ణదొడ్డికి చెందిన కోదండ రాముడు. స్టేట్ ర్యాంకు 13 వ స్థానాన్ని దక్కించుకొన్నారు. జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు ను సాధించారు. ఇలా ఎస్‌జిటిగా ,స్కూల్ అసిస్టెంట్‌గా టాపర్‌గా రాణించడంలో మండలంలో మెరిసిన ఆణిముత్యమని పలువురు మేధావులు అభివర్ణిస్తున్నారు. తండ్రి గోపాల్ యాదవ్ తల్లి పుష్పవతి వ్యవసాయ కూలీలు. ఇద్దరూ కుమారులు కాగా కోదండ రాముడు పెద్ద వాడు.. జూళాయి అని గ్రామంలో పిలుచుకున్న వాడే ఇప్పుడు విద్యాబుద్దులు క్రమశిక్షణ వంటివి నేర్పే వాడు అవడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న కుమారుడు శేఖర్ యాదవ్ కూడా గత ప్రభుత్వంలో సోషల్ వెల్ఫేర్‌లో ఉద్యోగం సాధించారు.



రెండోరోజు వైద్యాధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ మెడికల్ కాలేజీ లెక్చరర్ గ్యాలరీలో అసంక్రమిక వ్యాధుల ఎన్‌సిడి 4.0 కేన్సర్ వ్యాధి నివారణపై పట్టణ, ప్రాథమైక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమ ముగిసింది. రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మహేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ నోటి, రొమ్ము, గర్భాశయ కేన్సర్లను ముందుగా గుర్తించి ప్రజల ప్రాణాలను కాపాడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి కర్నూలు స్టేట్ కేన్సర్ ఆసుపత్రికి ప్రతి మంగళవారం, గురువారం ఓపి నంబర్ 222 కు పంపాలని తెలిపారు.. అసంక్రమిత వ్యాధులతోనే అధికంగా మరణాలు సంభావిస్తున్నాయన్నారు. 30 యేళ్ల దాటిన వారిలో బీపీ, షుగర్, వంటి సమస్యలు వస్తున్నాయని , మహిళల్లో క్యాన్సర్ల ముప్పు అధికంగా ఉందని, అసంక్రమిత వ్యాధులు సంక్రమించినవారు ఆరోగ్యంగా కనిపిస్తున్న శరీరం లోపల, గుండె, ఊపిరితిత్తులు మూత్రపిండాలు నేత్రాలు తదితర కీలక అవయవాల పనితీరు మందగిస్తుందన్నారు. సకాలంలో కేన్సర్‌ను గుర్తించకపోతే జీవితాంతం తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ మంజుషా, వైద్యులు వెంకటసుబ్బ నాగరాజు వివిధ విభగాలకు వచ్చే క్యాన్సర్ గురించి వివరించారు. క్యాన్సర్‌ను ఎలా గుర్తించాలి, ఏ లక్షణాల ద్వారా తెలుసుకోవాలనే విషయాన్ని వైద్యులకు వివరంగా పిపిటి ద్వారా వివరించారు. సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్‌రఘు, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్, ఆర్‌కెఎస్‌కె కన్సల్టెంట్ మల్లికార్జున, ఫైనాన్స్ కన్సల్టెంట్ అరుణ ప్రొజెక్టనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ మహేశ్వర ప్రసాద్

స్వచ్ఛత యజ్ఞంతో ఆరోగ్య సమాజం

- పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత-నగరాన్ని ప్రజల సహకారంతో సాధ్య
-ఆరు సూత్రాలతో 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

నగర ప్రజలు స్వచ్ఛతను యజ్ఞంగా భావిస్తేనే ఆరోగ్యమైన సమాజానికి బలమైన పునాదులు పడతాయని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ తెలిపారు. శనివారం డాక్టర్స్ కాలనీ పార్కులో 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో, పరిసరాల పరిశుభ్రతకు అంతే ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛతలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు పౌరులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని కోరారు. నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు పౌరులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని కోరారు.ఈ సారి 'మాన్సూన్ హైజీన్' అంశంపై అవగాహనకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోడ పత్రికను ఆవిష్కరించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఇ శేషసాయి, ఎంఇ మనోహర్, హార్టి కల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఇఇ నరేష్, ఎఇ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు రఫీ, హుస్సేన్ పాల్గొన్నారు.



పడిపోయిన వంతెనను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

వంతెన, రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అంజిబాబు

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని మాచనూరు గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు, వంతెన (బ్రిడ్జి) నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్.డి.అంజిబాబు కోరారు. శనివారం మాచనూరు గ్రామానికి వెళ్లే రోడ్డు, పడిపోయిన వంతెనను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎమ్.డి.అంజిబాబు, ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి, మండల కార్యదర్శి కృష్ణ మాట్లాడారు. జాతీయ రహదారి నుంచి గ్రామానికి వెళ్లే మూడు కిలోమీటర్ల బిటి రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతలు పడిందని తెలిపారు. గ్రామ అంచున ఉన్న వంకపై నిర్మించిన వంతెన పడిపోవడంతో గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు మండల కేంద్రానికి, ఇతర గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. పాలకులకు, ప్రభుత్వాలకు, అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్తులను ఏకం చేసి పాలకుల ఇళ్లను, ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు విరల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం పట్టని పాలకులు

- కెవిపిఎస్ నాయకులు



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దళితుల సంక్షేమం పట్టని పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని కెవిపిఎస్ ఎస్.దేవసహాయం, జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.డి.ఆనంద్‌బాబు, ఉపాధ్యక్షులు బి.కరుణాకర్ కోరారు. శనివారం పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు దేవ సహాయం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలకులు మారినా దళితుల పరిస్థితులు మారడం లేదన్నారు. ప్రగల్భాలు పలుకుతూ ముందుకొచ్చిన కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని పూర్తిగా అటకెక్కించిందని విమర్శించారు. గత ప్రభుత్వాన్ని విమర్శించి కార్పొరేషన్ రుణాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, ఒక్క సారిగా ఏడు లక్షల మంది యువకులు దరఖాస్తు చేసుకునేలోపు, రుణాలను చాప చుట్టేసిందని తెలిపారు. దళితపేటలన్నీ సమస్యలకు నిలయాలుగా మారాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013 కింద నిధులను కేటాయించి, దళిత పేటలు, దళితుల ప్రత్యక్ష ప్రయోజనాలకు ఖర్చు చేయడంలోనూ విఫలమైందని మండిపడ్డారు. దళిత సమస్యలపై సంఘటిత ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధం కావాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు, జిల్లా సహాయ కార్యదర్శులు బి.తిక్కప్ప, చిన్న మారయ్య, తిమ్మన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.హనుమంతు, జి.అంజి, నాగరాజు, ఆంథోని, గుంటెప్ప, చిన్నప్ప పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు టిడిపి అండ

ప్రజాశక్తి- దేవనకొండ

టిడిపి సభ్యత్వం కలిగి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు టిడిపి అండగా నిలిచిందని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప అన్నారు. గత కొన్ని నెలల క్రితం కరిడికొండ గ్రామానికి చెందిన హరిజన వెంకటేష్, కె.వెంకటాపురం గ్రామానికి చెందిన తలారి గోకారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి మంజూరు చేసిన ఆర్థిక సహాయం శనివారం మృతుల భార్యలు గౌతమి, హరితకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున అందించారు. టిడిపి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సభ్యత్వం నమోదు చేసుకొని ప్రమాదవ శాత్తు మరణించిన కుటుంబాలకు టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి అందించి ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలి పారు. టిడిపి నాయకులు రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, నాగరాజు గౌడ్, దేవేంద్ర గౌడ్, కరిడికొండ సర్పంచి హనుమంతు, గుడిమిరాళ్ల సర్పంచి శేషిరెడ్డి, కాకర్ల శాంతకుమార్, డి.ఉచ్చీరప్ప, జనసేన నాయకులు నంద పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవు

- మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ తెలిపారు. శనివారం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ మైదానం నుంచి శ్రీనివాస్ భవన్ మీదుగా భీమాస్ కూడలి వరకు సాగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పచ్చదనం పెంపొందించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని, దోమ కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. చెత్తాచెదారం ఆరుబయట, మురుగు కాలువల్లో వేయకుండా డస్ట్ బిన్లు ఉపయోగించి, పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. **ఎమ్మిగనూరు** మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డిఇ రాజానాయక్, మదన్ కుమార్, శరత్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జనార్దన్, పెద్దహరివాణం సర్పంచి హెచ్.రామన్న, పంచాయతీ కార్యదర్శి మంజునాథ మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి చేరుకుని రికార్డులను పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది ఎంకప్ప, వాటర్ మేన్ నాగరాజ్ పాల్గొన్నారు. **చిప్పగిరిలో** పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ దివస్ నిర్వహించారు. ఎంపిడిఒ అల్లా బకాష్, డిప్యూటీ ఎంపిడిఒ నాగరాజు హాజరయ్యారు. శుభ్రత, పరిశుభ్రతపై పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ... ఇంటి పరిసరాలను, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. మహిళా సంరక్షకులు గౌరేశ్వరి, వెల్ఫేర్ అసిస్టెంట్ అపర్ణ పాల్గొన్నారు. **మంత్రాలయంలోని** రాఘవేంద్ర సర్కిల్ మీదుగా కాలుష్య నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ సూర్యనారాయణ మాట్లాడుతూ... భూమిలో, నీటిలో కరగని ప్లాస్టిక్ వాడకం వల్ల కాలుష్యం ఏర్పడి కలుషితమై వ్యాధులు సోకుతాయని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి సహకరించాలని కోరారు. మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లతో, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.



ఆదోనిలో ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్



ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కమిషనర్, సిబ్బంది



ఆదోనిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎన్నో ఏళ్లుగా మున్సిపల్ కార్మికులు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు కోరారు. శనివారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు మాట్లాడారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ సెలవులు, గుర్తింపు కార్డులు, జాయినింగ్ లెటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 13 మంది పారిశుధ్య కార్మికులు అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారని, వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి కార్మికుల సమస్యలను వారంలోపు పరిష్కరిస్తామని, గుర్తింపు కార్డులు ఇస్తామని హామీఇచ్చారు. కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నాయకులు కె.ఇస్మాయిల్, కె.సాల్మన్, బి.రంగస్వామి, తిక్కయ్య, గోరు బాష, పల్లవి రాజు, సురేష్, వీరేష్, ఈరన్న, సిఐటియు నాయకులు బి.తిమ్మప్ప పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు



మొక్కలు నాటుతున్న కృష్ణమ్మ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- డిఎల్‌పిఒ తిమ్మక్క, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని డిఎల్‌పిఒ తిమ్మక్క, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. శనివారం మండగిరిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో పంచాయతీ పరిధిలో తిమ్మక్క, కృష్ణమ్మ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మొక్కలు నాటారు. 'పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.. మొక్కలు నాటి పర్యావరణానికి తోడ్పడుదాం' అనే నినాదాలతో మండిగిరి పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. చేతులను ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలో ఎఎన్ఎం హాస్టల్ విద్యార్థులకు వివరించారు. హాస్టల్‌ల్లోనే మొక్కలు నాటి పరిరక్షించాలని తెలిపారు. మాజీ ఎంపీపీ మురళీ, శ్రీనివాస్ చౌదరి, అనిమిరెడ్డి బాబురావు, నాగన్న, దేవేంద్ర, జనసేన నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.

కోలుకోలేక వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-ఆలూరు

గత 15 రోజుల క్రితం పట్టణంలోని వీధి పశువు పొడిచి కోలుకోలేక బుగులు ఆంజనేయులు (81) శుక్రవారం రాత్రి మృతి చెందారు. బంధువుల వివరాల మేరకు... పట్టణంలోని కోటవీధికి చెందిన బుగులు ఆంజనేయులు గత 15 రోజుల క్రితం సంత మార్కెట్‌లోకి వెళ్తుండగా వీధి పశువులు దాడి చేశాయి. గాయాలపాలైన ఆంజనేయులు కోలుకోలేక తన నివాసంలో మృతి చెందారు. మృతుని భార్య కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.

మెళకువలు పాటిస్తేనే మంచి దిగుబడి

- అగ్రికల్చర్ అసిస్టెంట్ మనోహర్

ప్రజాశక్తి - చిప్పగిరి

పంటల సాగులో మెళకువలు పాటిస్తేనే అధిక దిగుబడులు పొందేందుకు ఆస్కారం ఉంటుందని అగ్రికల్చర్ అసిస్టెంట్ మనోహర్ తెలిపారు. గతవారంలో 'పొలాల్లో వర్షపు నీరు.. రైతు కంట కన్నీరు' కథనం వచ్చిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. మల్లారెడ్డి అనే రైతు సాగు చేసిన పత్తి పొలంలో శనివారం నేమకల్లులో ఉన్నతాధికారులు, ఎఒ శ్రీరామ్ ప్రవీణ్ ఆదేశాల మేరకు రైతుతోపాటు పర్యటించి పత్తి సాగులో మెళకువలను వివరించారు. పత్తి మొక్క ఏ దశలో ఉంటే, ఏ సమయంలో ఏ మందులు పిచికారి చేయాలన్నది కూడా ప్రతి రైతూ తెలుసుకొని ఉండాలన్నారు. గ్రామ సేవకుడు ఎల్లప్ప పాల్గొన్నారు.

వృద్ధుల ఇంటి వద్దకే రేషన్ : తహశీల్దార్

ప్రజాశక్తి - గోనెగండ్ల

రేషన్ డీలర్లు వృద్ధులందరికీ తప్పనిసరిగా ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందజేయాలని తహశీల్దార్ పి.రాజేశ్వరి తెలిపారు. శనివారం మండలంలోని వెముగోడు గ్రామంలో ఒక రేషన్ షాపును తనిఖీ చేశారు. దుకాణంలోని సరుకు నిల్వలను, స్టాక్ బుక్‌ను పరిశీలించారు. రేషన్ షాపులను ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో కచ్చితంగా తెరిచి ఉంచాలని, రేషన్ పంపిణీలో కార్డుదారులకు ఎలాంటి అసౌకర్యమూ లేకుండా చూసుకోవాలని తెలిపారు. వృద్ధులందరికీ ఇంటి వద్దకే రేషన్ అందజేయాలని డీలర్లను ఆదేశించారు. సీనియర్ సహాయకులు రామయ్య పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

- పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య

ప్రజాశక్తి - హోళగుంద

అల్లర్లు చేయకుండా, వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య సూచించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు తీసుకుని అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. తహశీల్దార్ నిజాముద్దీన్ (ఎఫ్ఎసి), ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి, ఎస్ఐ దిలీప్ కుమార్ పాల్గొన్నారు. **ఆలూరు** పోలీసు స్టేషన్‌లో మత పెద్దలు, ప్రజలతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. డీఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ... రహదారులకు అడ్డంగా లేకుండా వినాయక మండపాలను జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సిఐ రవి శంకర్ రెడ్డి, ఎస్ఐ మహబూబ్ బాష పాల్గొన్నారు. **నందవరం** మండలం కనకవీడు గ్రామంలో రూరల్ సిఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. చెడు అలవాట్లు కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, ప్రజాశాంతికి భంగం కలిగించే వ్యక్తుల ఇళ్లను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో సమావేశం నిర్వహించారు. సిఐలు కోసిగి మంజునాథ్, ఎమ్మిగనూరు టౌన్ శ్రీనివాసులు, గోనెగండ్ల విజయభాస్కర్, మంత్రాలయం రామాంజినేయులు, ఎస్ఐలు నందవరం కేశవ్, ఎమ్మిగనూరు రూరల్ శ్రీనివాసులు, ఎమ్మిగనూరు టౌన్ మధుసూదన్, పెద్దకడబూరు నిరంజన్ రెడ్డి, మంత్రాలయం శివాంజల్ పాల్గొన్నారు. **కౌతాళం** పోలీసు స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సిఐ అశోక్ కుమార్, నాయకులు మారుతి మోహన్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెంకటపతి రాజు, సభ్యులు రాజానందు, రాఘవేంద్ర శెట్టి, సుబ్బరాజు, ఆవాజ్ గౌరవాధ్యక్షులు ఖాజా హుస్సేన్ మాట్లాడారు. చౌదరి బసవరాజు, గిరి, మంజు, ఏకామ్ రెడ్డి, మహ్మద్, ఖాసీం పాల్గొన్నారు.



హోళగుందలో మాట్లాడుతున్న పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య



నందవరంలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

వ్యవసాయ కుటుంబంలో వికసించిన గురువులు

- జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించిన తాళ్లూరు స్వాతి

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని మారుమూల గ్రామమైన నదిచాగిలో వ్యవసాయ కూలీల ఇంట్లో డీఎస్సీలో ర్యాంకులు సాధించి గురువుగా వికసించారు. గ్రామానికి చెందిన తాళ్లూరు స్వాతి (బీసీ –డి) ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్ష రాసి కన్నడ మీడియం సోషల్‌లో స్కూల్ అసిస్టెంట్ ర్యాంక్ (70.83) సాధించి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించారు. తాళ్లూరు విరుపాక్షి గౌడ్, రాజేశ్వరి దంపతులకు ఇద్దరు అమ్మాయిలు. ఒక అబ్బాయి సంతానం. రెండో అమ్మాయి స్వాతి ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టడంతో కుటుంబంలో ఆనందం వికసించింది. ఇదే గ్రామానికి చెందిన వడ్డే నాగరాజు కన్నడ మీడియంలో బిఇడి పూర్తిచేసి,



స్వాతి



నాగరాజు

ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్ష రాసి కన్నడ లాంగ్వేజ్ స్కూల్ అసిస్టెంట్‌లో 74.33 ర్యాంకు సాధించి జిల్లాలో రెండో స్థానంలో నిలిచారు. ఈ కుటుంబం కూడా గ్రామంలో వ్యవసాయ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తోంది.వడ్డే నాగరాజు ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టడంతో శనివారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మరో ఆరుగురు కూడా ఉపాధ్యాయులుగా అడుగుపెట్టే అవకాశం ఉండడంతో ఒకే గ్రామంలో ఎనిమిది మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించి గ్రామ పేరును జిల్లాలో మార్మోగేలా చేశారు. అలాగే కౌతాళంలో సుమారు పదిమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా అర్హతలు పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కోసిగి : మెగా డీఎస్సీ మెరిట్ జాబితాలో కోసిగి మండలానికి చెందిన యువత మంచి ర్యాంకులు సాధించి ప్రతిభ కనపరిచారు. శనివారం విడుదల చేసిన ఫలితాల్లో దేశంలోనే నిరక్షరాస్యతలో రెండో స్థానంలో ఉన్న మండలంలో స్కూల్ అసిస్టెంట్ ఫలితాల్లో సూరిపోగు పులిరాజు జిల్లా ఆరో ర్యాంకు సాధించారు. మండలంలో ప్రస్తుతం ఉన్న విద్యార్థులు బాగా చదువుకుని గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలు కోరారు. మండలంలో 20 నుంచి 30 మంది యువకులకు ర్యాంకులు వచ్చినట్లు సమాచారం. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఉద్యోగాలు రావచ్చని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



పులి రాజు

ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికపై అభినందన

ప్రజాశక్తి -దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో అత్యధిక సంఖ్యలో 20 మంది ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక కావడం పట్ల సర్పంచి ఎం.అరుణ్ కుమార్ శనివారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకపోవడంతో తీవ్ర నిరుత్సాహంలో ఉన్న నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా ప్రవేశ పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఫలితాల్లో సత్తా చాటి ఒకేసారి 20 మంది ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



ప్రతికా ప్రకటన

ఇందు మూలంగా తెలియజేడం ఏమనగా కింద కనబరిచిన నా క్లయింట్స్‌కు సంబంధించిన ఇంటి ఒరిజనల్ ఆస్తి పత్రాలు సర్వే నెంబర్ 244Bకు సంబంధించిన ఇంటినెంబర్ 4-343-55A, టెలికాం నగర్, ఫారెస్ కార్యాలయం వెనుక భాగం. ఈ ఆస్తి N.ఆరీఫా బాను, W/o N. మహబుబ్ బాష, మరియు N.మహబుబ్ బాష S/O N.లేట్ హజరత్ సాబ్ మీద జాయింట్ రిజిష్టర్ అయింది. డాక్యుమెంట్ నెంబర్ : 8222/2014 ఈ డాక్యుమంట్ ను జిరాక్స్ చేయించుకు నేందుకు వెళ్లినప్పుడు ఒరిజనల్ డాక్యుమెంట్ మీసింగ్ అయింది. దీనిపై మీసేవలో అప్లికేషన్ నెంబర్ MLDO 12500534727 మీసింగ్ అయినట్లు నా క్లయింట్స్ పోలీసు వారికి 13-06-2025 న ఫిర్యాదు చేశాం. పై డాక్యుమెంట్ ఏవరికైనా దొరికిన, లేక ఏవరికైన అభ్యంతరాలు ఉన్నయడల 7 రోజుల్లో కింద కనబర్చిన అడ్రస్ నందు సంప్రదించాలని కోరుతున్నాం.

S.MD.SHAKIR HUSSAIN,
M.B.A, LL.B,
P.HUSSAINSANI,
Journalism,
LL.M. Advocates.
Door No: 23-212, Karvan Pet, Adoni.
Cell: 9912932948 / 9346807746

శ్రీమఠంలో ఘనంగా స్వర్ణ పల్లకోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో స్వర్ణ పల్లకి మహోత్సవం నిర్వహించారు. శనివారం అమావాస్య సందర్భంగా శ్రీరాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు కపిల్ స్వామి, సహాయ పిఆర్ఒ హొన్నొళ్లి వ్యాసరాజాచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకిలో ఉంచి భక్తుల మధ్య భాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాలతో పల్లకోత్సవం చేపట్టారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.

శ్రీమఠంలో ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ

మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్ శనివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం సహాయక పిఆర్ఒ హొన్నొళ్లి వ్యాసరాజాచార్, ప్రొటోకాల్ పోలీసు సిబ్బంది రంగస్వామి స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులకు చంద్రశేఖర్ రావును పరిచయం చేశారు.

దేవరగట్టులో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - హోళగుంద

దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పూజారి గిరి స్వామి, మనోహర్ స్వామి తెలిపారు. స్వామి వారికి జలాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, బండారు, చందన అభిషేకంతో పాటు ఆకుపూజ నిర్వహించినట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

రాఘవేంద్రుని సన్నిధిలో తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామిని టిటిడి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి దర్శించుకున్నారు. శనివారం అమావాస్య సందర్భంగా స్వామి వారి దర్శనార్థమై శ్రీమఠం చేరుకున్న ఆయనకు ఎఎఒ మాధవ శెట్టి, సహాయక పిఆర్ఒ హొన్నొళ్లి వ్యాసరాజాచార్ స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళహారతులు స్వీకరించారు. పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు ఆయనకు శేష వస్త్రం అందజేసి ఆశీర్వదించారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, ఎస్ఐ శివాంజల్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ, పోలీసు రంగస్వామి, కోసిగి మండల నాయకులు భరద్వాజ్ శెట్టి స్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి, మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అమర్‌నాథరెడ్డి, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ వట్టెప్ప గారి నరసింహ, చిన్న సుంకప్ప, హండే అనుమంతు, చిన్న భీమ, వనికె నాగరాజు, గనేకంటి రామకృష్ణ విద్యా కమిటీ ఛైర్మన్ గనేకంటి గురురాజ, నాయకులు గువ్వల భీమన్న, వీరేష్, తిక్కస్వామి గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యోబు పాల్గొన్నారు.

తిక్కారెడ్డికి నాటక కళాసమితి కృతజ్ఞతలు

టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డికి శ్రీరాఘవేంద్ర నాటక కళాసమితి కృతజ్ఞతలు తెలిపింది. మంత్రాలయం వచ్చిన ఆయనను టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, ఎస్ఐ శివాంజల్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథరెడ్డిని స్థానిక పంకజ ప్యారడైజ్‌లో కలిసి శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. నాటక కళాసమితి సభ్యులు వట్టెప్ప గారి చిన్న సుంకప్ప మాట్లాడుతూ... ఇటీవల రాఘవేంద్ర స్వామి సప్త రాత్రోత్సవాల్లో భాగంగా పంచమాంకాలతో నిర్వహించిన నాటకానికి ఆర్థికంగా సహకరించారని తెలిపారు.



ఆలయ ప్రాంగణంలో ఉన్న తిక్కారెడ్డి

సెప్టెంబర్ 13న రెడ్‌క్రాస్ సొసైటీ సమావేశం

- తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్

ప్రజాశక్తి - చిప్పగిరి

సెప్టెంబర్ 13న జరిగే రెడ్ క్రాస్ సొసైటీ కార్య నిర్వహణ సమావేశానికి సభ్యత్వం ఉన్న వారందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రెడ్ క్రాస్ కార్య నిర్వహణ కమిటీ సెప్టెంబర్ 15 నాటికి ముగియనున్న నేపథ్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడానికి రెడ్ క్రాస్ పాట్రన్లు, వైస్ పాట్రన్లు జీవితకాల సభ్యులు, అసోసియేట్ సభ్యులు హాజరు కావాలని కోరారు. సాధారణ సమావేశం సెప్టెంబర్ 13న 11 గంటలకు కర్నూలు సునయన ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. కలెక్టర్ రంజిత్ బాష, డిఆర్ఒ వెంకటనారాయణమ్మ అధ్యక్షత వహిస్తారన్నారు. సభ్యులందరూ కూడా తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఆర్ఐ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ వీరేష్ పాల్గొన్నారు.



మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1060/2024

మేకల సాయికుమార్. ...వాది

-ఎదురి-

శ్రీపతి పండితచార్యుల పద్మజ. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

శ్రీపతి పండితచార్యుల పద్మజ
భర్త శ్రీపతి పండితచార్యుల శ్రీకాంత్,
ఇంటి.నెం. 45/24-కె-25-ఇ1, శ్రీకృష్ణకాలనీ,
అశోక్‌నగర్, కర్నూలు సిటి మరియు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.19,54,000/- ముందు వడ్డి, కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తేది : 9-9-2025 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 9-9-2025

యం. ఆర్.క్రిష్ణ
యస్. పాపన్న
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KURNOOL
I.P. NO. 40 / 2022

Kandath Raghunath. ...Petitioner

- Vs -

M.T. Venkateswarlu and 8 others. ...Respondents

Notice to Respondents 2 and 8

R2 - S.Shareef S/o Not Known, H.No.62-12, Chidambara Rao Street, Kurnool City.
R8 - Bhoomi Venkata Rami Reddy S/o Not Known H.No.6-242, Masjid Nagar, Balaji Nagar, Kurnool City.

అర్జీదారుడు (కందత్ రఘునాథ్) తనను దివాలాదారుగా తీర్మానించమని పై I.P ని దాఖలు చేసివున్నాడు. పైసదరు I.P నందు 2 మరియు 8వ రెస్పాండెంట్లు అయిన మీ ఇరువురి నోటీసు జారీ నిమిత్తము 25-8-2025 వ తేది నాడు వాయిదా ఉన్నది. ఇందులో 2 మరియు 8 వరెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 25-8-2025 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల ఏమిలేవని తీర్మానించుకొని పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 25-8-2025

సి. నాగమల్లేశ్వర రెడ్డి,
అర్జీదారు పరం న్యాయవాది, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.463/2022 ఇన్ ఓ.యస్.నెం. 1230/2022

గొల్ల శివ కుమార్. ...అర్జీదారు /వాది

- వర్సెస్ -

పి. సుభాన్ బాషా. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు/ప్రతివాదికి
Order-38-Rule-5 ప్రకారం నోటీసులు

పి.సుభాన్ బాషా తండ్రి పి. నబిసాబ్ @ పి.చిన్న నబిసాబ్, వ్యాపారం, ఇంటి నెం. 81/297-1, వివేక్ నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, ప్రతివాది నుండి దావా మొత్తం వగైరాలు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో దావా బాకీకి పూచిగా షెడ్యూలు ఆస్తిని హెూల్ జప్తి చేయమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో రెంస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 18-9-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరె పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

Schedule:
House (with Ground Floor and First Floor) Bearing Door no. 81/297-1, Vivek Nagar, Kallur, Kurnool District, with an Extent of 1200 Sq.ft, situated in the Southern Half Portion of Plot no.26 of Kurnool Municipal Corporation, Kurnool situated in Survey no. 554/2.
Market Value is Rs. 18,50,000/-
Bounded by :
East : Plot No.32
West : Road
North : Land of P. Chinna Chand Vali with same plot no.26
South : Plot No.27

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వాయిదా తేది : 18-9-2025

బి. శ్రీకాంత్,
వి. భార్గవ్,
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 1230/2022

గొల్ల శివ కుమార్. ...వాది

-వర్సెస్-

పి. సుభాన్ బాషా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

పి. సుభాన్ బాషా తండ్రి పి. నబిసాబ్
@ పి.చిన్న నబిసాబ్, వ్యాపారం, ఇంటి నెం.
81/297-1, వివేక్ నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలోవాది, ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 16,14,399/-,ముందు వడ్డి,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 18-9-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరె పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వాయిదా తేది : 18-9-2025

బి. శ్రీకాంత్,
వి. భార్గవ్,
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.406/2024 ఇన్ ఓ.యస్.నెం.1060/2024

మేకల సాయికుమార్. ...అర్జీదారు /వాది

-ఎదురి-

శ్రీపతి పండితచార్యుల పద్మజ. ...రెస్పాండెంటు/ప్రతివాది

శ్రీపతి పండితచార్యుల పద్మజ
భర్త శ్రీపతి పండితచార్యుల శ్రీకాంత్,
ఇంటి.నెం. 45/24-కె-25-ఇ1,
శ్రీకృష్ణకాలనీ, అశోక్‌నగర్, కర్నూలు సిటి మరియు జిల్లా.

Notice to Respondent U/O 38 Rule 5 of C.P.C

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, ప్రతివాది నుండి దావా మొత్తం వగైరాలు రాగోరి దావా దాఖలు చేస్తూ దావా బాకీకి పూచిగా షెడ్యూలు ఆస్తిని హెూల్ జప్తి అటాచ్‌నెంట్ బిఫోర్ జడ్జిమెంటు కోరి అర్జీదాఖలు చేసినాడు. ఇందులో రెంస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 9-9-2025 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule:
The house plot property bearing no.103 situated in Sy.No. 104/3A1 of Stantapuram, Mamidalapadu Village, Kurnool Urban Mandal and Kurnool District, which is within the Sub - Registration Office of Kurnool and Registration District of Kurnool is as follows :
East : Plot No.104,
West : Plot No. 102;
North : Plot No.100 ,
South : 25 feet vide road.
Measurement :
East to West : 40 feet North to South : 55 feet.
Total extent : 2200 sq.feet or 244.44 sq.yards.
Market Value : Rs.24,44,400/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 9-9-2025

యం. ఆర్.క్రిష్ణ,
యస్. పాపన్న
అర్జీదారు పరం అడ్వకేట్లు,
కర్నూలు.



సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేసిన విద్యార్థులతో నిర్వహకులు

ఎస్‌వికె ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలు 16 మంది విద్యార్థిని, విద్యార్థులకు మెమంటో, ప్రశంసా పత్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు ప్రభు అధ్యక్షత వహించగా పోటీల్లో ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాల విభాగాల్లోమొదటి, రెండవ స్థానంలో నిలిచిన షహనాజ్ , శైలజ , సమీర , కీరవాణి లకు ముఖ్య అతిధులుగా చిన్న పిల్లల వైద్య నిపుణులు (నియోనాటాలజీ) డాక్టర్ ఎన్.భారతి, ఆర్ఐఒ లాలప్ప లు మెమంటోల ప్రదానం అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు ధనుంజయుడు , ప్రజాశక్తి జనరల్ మేనేజర్ నరసింహ స్వతంత్రోద్యమం గురించి మాట్లాడారు. "స్వాతంత్ర్యం ఒక్కరోజులో లభించలేదు. అనేకమంది వీరమరణాలు పొందారన్నారు. తమ రక్తం చిందించారన్నారు. ఆ త్యాగ స్ఫూర్తి వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం యువతకు ఆదర్శమని, వారి కలల భారతాన్ని నిర్మించేందుకు విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞానకేంద్రం సభ్యులు ఎల్లా గువేరా, ప్రమోద్, అధ్యాపకులు సువర్ణ , రేష్మ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



ఉపాధి కూలికి రూ. 2లక్షల సాయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కరెంట్ షాక్ ప్రమాదంలో మృతి చెందిన ఉపాధి కూలి అన్నలదాసు జనార్ధన్ కుటుంబ సభ్యులకు ఎయిర్ టెల్‌పేమెంట్స్ బ్యాంక్ ద్వారా రూ.2 లక్షలు శనివారం జిల్లా యాజమాన్య సంస్థ ప్రాజెక్ట డైరెక్టర్ వెంకటరమణయ్య చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వేణు, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఐత నవీన్‌శెట్టి , కర్నూలు జిల్లా మేనేజర్ బి. వీరారెడ్డి, కస్టమర్ గ్రీవెన్స్ మేనేజర్ షేక్ మహబూబ్ బాషా, ప్రమోటర్ శివమ్మ తో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజేతలను అభినందించిన ప్రిన్సిపాల్ అరుణశ్రీ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కృష్ణానగర్ సర్వేపల్లి స్కూల్ విద్యార్థులు తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ అరుణశ్రీ అభినందించి పతాకాలు, సర్టిఫికెట్లు అంద జేశారు. ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో ప్రతి ఒక్క విద్యార్థి సాధన చేయాలని, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి రోజు ఒక గంట స్పోర్ట్స్‌కు సమయం కేటాయించాలని చెప్పారు. విద్యార్థులు నిహాల్, సాయితేజ, రియాజ్‌బాషహఫ్సా, ఎజివెయిట్ కేటగిరీలో బంగారు, సిల్వర్, బ్రాస్ మెడల్స్ సాధించారు. తైక్వాండో మాస్టర్ బి నాగరాజు పాల్గొన్నారు.



క్రీడాకారిణికి సర్టిఫికెట్ ఇస్తున్న అరుణశ్రీ

టంగుటూరికి కాంగ్రెస్ నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షేక్ జిలానిబాష పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలను కొనియాడారు. ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్‌ఖాద్రి పాషా, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల అమన్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ మోడీకి కాపు కాస్తుంది

-బిజెపికి ఎన్నికల సంఘం ఏజెంటుగా మారింది

-దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపికి పరిపాలించే హక్కు లేదు

నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి పాలించే అర్హత లేదని, ఎన్నికల కమిషన్ మోడీ కాపు కాస్తూ, బిజెపికి ఏజెంటుగా మారిందని నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీనరసింహయాదవ్ ఆరోపించారు. కర్నూలు నంద్యాల చెక్‌పోస్టు దామోదరం సంజీవయ్య భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రోడ్డుపై బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేస్తూ భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, రాజ్యాంగం మనకిచ్చిన వజ్రాయుధం లాంటి పవిత్రమైన ఓటు బిజెపి అధికార దాహానికి దుర్వినియోగం అవుతుందని అన్నారు. దొంగ ఓట్ల చేరికతో వ్యవస్థ భ్రష్టుపట్టిందని, దొడ్డిదారిలో బిజెపి గెలుపు కోసం ఎన్నికల కమిషన్‌ను కలుషితం చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి కాపు కాయాల్సిన ఎన్నికల కమిషన్ మోడీకి కాపు కాస్తోందని అన్నారు. – ఎన్నికల కమిషన్ తీరు చూస్తే మేడిపండు చందంగా మారిందన్నారు. స్వతంత్ర వ్యవస్థ కాస్త బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారింది అన్నారు. ఈ కార్యక్రమం లో డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త మద్దిలేటి స్వామి, శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త ఇస్మాయిల్,



బిజెపి దొంగ ఓట్ల రాజకీయాన్ని నిరసిస్తూ పదర్శన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నంద్యాల నియోజకవర్గ సమన్వయ కర్త చాకలి పుల్లయ్య, ఆళ్లగడ్డ నియోజకవర్గ సమన్వయ కర్త బరగొడ్ల హుస్సేన్ బాష, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయ కర్త తేనె నాగరాజు, బనగానపల్లె నియోజకవర్గ సమన్వయ కర్త బాలు యాదవ్, కర్నూల్ సిటీ అధ్యక్షులు జిలాన్ బాష, కొడుమూరు నియోజకవర్గ సమన్వయ కర్త అనంత రత్న మాదిగ, నంద్యాల పార్లమెంట్ మహిళా జిల్లా అధ్యక్షురాలు దాసరి సుమిత్ర, నంద్యాల పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్, నంద్యాల పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి,నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంద్యాల పార్లమెంట్ 16 వార్డ్ల ఇంచార్జ్ రజాక్ వలి తదితరులు పాల్గొన్నారు.

కెఎంసి, జిజిహెచ్‌లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

"స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమాన్ని కర్నూలు మెడికల్ కాలేజీ లో, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ శనివారం నిర్వహించారు. కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ ఆధ్వర్యంలో ఈ నెల ప్రభుత్వం ఇచ్చిన థీమ్ "మాన్సూన్ హైజిన్" కు అనుగుణంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ వర్షాకాలంలో ఎక్కువ చోట్ల నీరు నిలువ ఉండే అవకాశం ఉంటుందని అది దోమలకి ఆవాసంగా మారుతాయని, పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా గుంతలను పూడ్చాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని, యాంటి లార్వల్ ఆక్టివిటీ లో భాగంగా క్రమం తప్పకుండా స్ప్రే చేయడం



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఎంహెచ్‌ఓ శాంతకళ

ఫాగింగ్ చేయడం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. విద్యార్థులందరితో ర్యాలీ నిర్వహించారు. 'మాన్సూన్ పరిశుభ్రతపై ప్రతిజ్ఞ' చేయించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతులు డాక్టర్ సుధా కుమారి, ప్రొఫెసర్లు, హెఒడిలు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మాన్సూన్ హైజీన్ అనే థీమ్‌తో నిర్వహించారు. డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రైనేజీల శుభ్రం, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీటి తొలగింపు దోమలు వద్ధి చెందకుండా నిర్మూలన చేపట్టాలని ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు శానిటేషన్ , పెస్ట్ కంట్రోల్ సిబ్బంది ప్రత్యేక దష్టి పెట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపించుకోవడంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది



మొక్కలు నాటి నీరు పోస్తున్న డాక్టర్ కె.వెంకటేశ్వర్లు

అని అన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ శ్రీరాములు, ఇన్చార్జి సిఎస్ఆర్ ఎంఒ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ కిరణ్ కుమార్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న కెఎంసి ప్రిన్సిపల్ డా చిట్టినరసమ్మ

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు చిరునామా మేడికవర్ హాస్పిటల్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పొద్దుటూరుకు చెందిన పేషెంట్ ఆదినారాయణ ఒక సంవత్సరం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అతను కర్నూలు డికవర్ హాస్పిటల్స్‌లో ఉన్న డాక్టర్ సిద్ధార్థ్ హేరూర్‌ను సంప్రదించారు. డాక్టర్ పరీక్షించి అతని పరిస్థితి గురించి వివరించాడు. అదే సమయంలో మెడికవర్ జీవందాన్ లైసెన్స్ పొందింది. జీవన్‌దాన్ ద్వారా అతని పేరు నమోదు చేశారు. ఆగస్టు 13న తెలుగు రామ సుబ్బయ్య వయస్సు (39) పెద్ద కొప్పర్ల గ్రామం, కోయిలకుంట్ల నంద్యాల జిల్లాకు చెందిన వ్యక్తి వృత్తిధర్మం పని చేస్తుండగా కింద పది తనకు బలమైన గాయం కావడంతో మేడికవర్ హాస్పిటల్స్‌లో చేరారు. ఈనెల12న బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించాడు. అందువలన తెలుగు రామ సుబ్బయ్య వారి బంధువులు సమావేశమై అవయవ దానం గురించి వివరించారు. జీవన్‌దాన్



కిడ్నీ అమర్చిన వ్యక్తితో వైద్యులు, మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది

ద్వారా మనం అవసరమైన రోగికి దానం చేయవచ్చు వారు సరే అని చెప్పి అవయవ దానానికి ముందుకు వచ్చారు. ఈనెల 13న అవయవదానం చేశారు. సేకరించిన 1. కిడ్నీ – అపోలో నెల్లూరు, లివర్ – కిమ్స్ కర్నూలుకు, కిడ్నీ – మేడికవర్ కర్నూలుకు జీవన్‌దాన్ ద్వారా కేటాయించారు. అదేరోజున ఆదినారాయణ కిడ్నీలో 30శాతంతో నీటిబుదుగలు ,కిడ్నీ వాపు ఉండడం వలన నెఫ్రెక్టమీ శస్త్రచికిత్స ద్వారా డాక్టర్ అద్బుల్ సమద్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ పాత కిడ్నీ ని తొలగించి, అవయవదానం చేసిన కిడ్నీని అమర్చారు. నెఫ్రెక్టమీ శస్త్రచికిత్స వల్ల సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కిడ్నీ అమర్చిన ఆదినారాయణ మంచి ఆరోగ్యంగా డయా లిసిస్ నుంచి విముత్తి పొదండం ఆరోగ్యంగా డిచ్చార్జి అయ్యారు. సహకరించిన డాక్టర్ అద్బువల్ సమ్మద్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, డాక్టర్ సిద్ధార్థ్ హేరూర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ ,మూత్రపిండ మార్పిడి ఫిజీషియన్ డాక్టర్ బి ప్రవీణ్, డాక్టర్ విజయ్ సాయి ,డాక్టర్ రేష్మా కన్సల్టెంట్ అనస్థీషియా, డాక్టర్ శరత్ , డాక్టర్ అమరసింహ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్, డాక్టర్ విశ్వ కుమార్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, డాక్టర్ నాగ సురేష్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ ఫిజిషియన్ ,నర్సింగ్ స్టాఫ్ ఐసియు సాట్ఫ్, నర్సింగ్ స్టాఫ్ ఆపరేషన్ టీమ్ పేరు పేరు నా ధన్యవాదాలు, హర్షంప్రకటించారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

పత్తికొండ రూరల్ సిఐ పులి శేఖర్ గౌడ్

ప్రజాశక్తి -పత్తికొండ

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు పట్టదలుతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పత్తికొండ రూరల్ సిఐ పులి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో కెటిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్మోహన్ ఆధ్వర్యంలో పత్తికొండ రూరల్ సిఐ పులి శేఖర్ గౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల సామాగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇష్టంతో చదివి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు



విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న సిఐ పులి శేఖర్ గౌడ్

తీసుకురావాలని అన్నారు. చదువు పట్ల ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయ్ వీరయ్య, పాఠశాల హెచ్‌ఎం పి.వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవికిషోర్ మిస్మత్ పాల్గొన్నారు.

టిజిటిలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కల్లె మహేశ్ బాబు

-అభినందనలు తెలిపిన జిల్లా కురువ సంఘం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన కురువ కల్లె మహేశ్ బాబు ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్, తెలుగులో 85.20 స్కోర్ సాధించినందుకు కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, అసోసి యేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, ప్రధాన కార్యదర్శి ఎం కె.రంగస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్మ, ప్రధాన కార్యదర్శి అనిత, తదితరులు అభినందనలు తెలిపారు.